**DRAFT OF THE NOTIFICATION FOR APPROVAL**

**తెలంగాణా ప్రభుత్వం**

**మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమం**

**యాదాద్రిభువనగిరి జిల్లా**

**నోటిఫికేషన్ నం. 195/ఏ/2017, తేది: 12 . 08 .2021**

**పత్రికా ప్రకటన**

భువనగిరి జిల్లాలోని 04 ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ కార్యాలయ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మినీ అంగన్వాడీ టీచర్ల పోస్టులను భర్తీ చేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హత, ఖాళీలు మరియు ఇతర వివరముల కొరకు http://wdcw.tg.nic.in వెబ్ సైట్ నందు చూసుకొని దరఖాస్తు చేసుకొనగలరు .

| క్రమ సంఖ్య | ప్రాజెక్ట్ పేరు | అంగన్వాడీ టీచర్ | అంగన్వాడీ ఆయాలు | మినీ అంగన్వాడీ టీచర్ | మొత్తము ఖాళీలు |
|---|---|---|---|---|---|
| 01 | ఆలేరు | 03 | 14 | 01 | 18 |
| 02 | భువనగిరి | 02 | 11 | 01 | 14 |
| 03 | మోత్కూర్ | 03 | 06 | 01 | 10 |
| 04 | రామన్నపేట | 00 | 14 | 01 | 15 |
| | **మొత్తం** | **08** | **45** | **04** | **57** |

**అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు :**

1. అభ్యర్థిని తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణురాలయి ఉండాలి.
2. దరఖాస్తు చేసుకునే అభ్యర్థినులు తేది:01.07.2021 నాటికి 21 సం.ల వయస్సు నిండి 35 సం.ల వయస్సు మించకుండా ఉండాలి.
3. అభ్యర్థిని తప్పనిసరిగా వివాహితురాలయి స్థానికురాలై ఉండాలి.
4. ట్రైబల్ ఏరియాలో అభ్యర్థినులు తప్పనిసరిగా ఆయా గ్రామాల (హాబిటేషన్) నందు మాత్రమే నివసిస్తూ ఉండాలి.
5. రూరల్ ప్రాంతం అయినచో అభ్యర్థిని తప్పనిసరిగా స్థానికంగా ఆ గ్రామపంచాయతీలో నివసిస్తూ ఉండాలి.
6. పట్టణ ప్రాంతం అయినచో అభ్యర్థిని తప్పనిసరిగా సంబంధిత వార్డుయందు నివసిస్తూ ఉండాలి.
7. యస్.సి., యస్.టి. క్యాటగిరికి కేటాయించిన అంగన్ వాడీ కేంద్రములకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థినులలో 21సం.లు నిండిన అభ్యర్థినులు లేనియడల 18 సం.లు నిండిన అభ్యర్థినులను పరిగణన లోనికి తీసుకొనబడును .

**ఈ క్రింద తెలుపబడిన వికలాంగులైన అభ్యర్థినులు కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును:**

8. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.
9. అంధత్వం ఉన్నప్పటికి (యెస్కార్ట్) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించు కోగలిగినవారు.
10. కాళ్ళు, చేతులకు సంబంధించిన అంగవైకల్యం కలిగినప్పటికినీ పూర్వ ప్రాథమిక విద్యను నేర్పుటకు గానీ, పిల్లల సంరక్షణ గానీ యెలాంటి ఆటంకం లేకుండా చేయగలిగిన వారు .

**జతపరచవలసిన ధ్రువపత్రాలు (స్కాన్డ్ కాపీలు)**

11. పుట్టిన తేదీ / వయస్సు ధృవీకరణ పత్రము
12. కుల ధృవీకరణ పత్రము
13. విద్యార్హత ధృవీకరణ పత్రము, పదవ తరగతి మార్కుల జాబితా
14. నివాస ధృవీకరణ పత్రము (తహశీల్దార్)
15. వితంతువు అయితే భర్త మరణ ధృవీకరణ పత్రము
16. అనాధ అయితే అనాద ధృవీకరణ పత్రము
17. వికలాంగులు అయినట్లయితే సంబంధించిన సదరమ్ మెడికల్ సర్టిఫికేట్ .

దరఖాస్తుతో పాటు తగు ధృవీకరణ పత్రములు గెజిటెడ్ అధికారి అటెస్టేషన్ తో తేదీ:16. 08.2021 నుండి 25.08.2021 సాయంత్రం 5.00గం.ల లోపు ఆన్లైన్ http://wdcw.tg.nic.in ద్వారా దరఖాస్తు చేసిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించబడును. దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయమునందు సంప్రదించి తేదీ:26 .08.2021 నుండి 28.08.2021 వరకు ఒరిజినల్ సర్టిఫికేట్స్ ను పరిశీలన చేయించుకోగలరు . లేనిచో దరఖాస్తులు పరిగణనలోనికి తీసుకోనబడవు.

❖ ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దుపరచడానికి గాని, మార్పులు చేయడానికిగానీ ఈ క్రింద సంతకం చేసిన అధికారికి పూర్తి అధికారం కలదు .

నోట్: ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడును. అప్ లోడ్ చేసినప్పుడు సమర్పించిన ధృవీకరణ పత్రాలు మాత్రమే సెలక్షన్ కి పరిగణనలోనికి తీసుకొనబడును.

12/8/21

జిల్లా కలెక్టర్

యాదాద్రిభువనగిరి జిల్లా

12/8/2021

జిల్లా సంక్షేమ అధికారి

మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమం

యాదాద్రిభువనగిరి జిల్లా

Scanned with CamScanner